# Prizes Distribution for NSS National Integration Camp Participants

తేది:20.02.2020

కర్ణాటక రాష్ట్రం కువెంపు విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపు ఉత్సవాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు వర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య తెలిపారు. ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి పది మంది విద్యార్థినీ విద్యార్థులు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 13 యూనివర్శిటీలు పాల్గొనగా అందులో ద్రవిడ వర్శిటీ తరపున వివిధ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా "ఇంటిగ్రేషన్ వాక్" విభాగంలో ద్రావిడ విశ్వవిద్యాలయం మొదటి బహుమతిని సాధించినట్లు తెలిపారు. దీంతో పాటు అన్ని విభాగాల ప్రదర్శనల్లోనూ ద్రావిడ విశ్వవిద్యాలయం తరపున విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపులో అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చి బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధలు శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులు సాధించిన ధృవీకరణ పత్రాలు, బహుమతులను ఈ సందర్భంగా వారికి అందజేసి అభినందనలు తెలిపారు. దీంతో పాటు విద్యార్థులతో పాటు ప్రతినిధిగా వెళ్ళిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీప్రియను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి, డా.వి.గోపాల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp


National Integration Camp
National Integration Camp
URGENT


YOU ARE
UNDER CCTV
SURVEILLANCE
DRAVIDIAN UNIVERSITY
NSS

News paper Clippings:



విద్యార్థిని అభినందిస్తున్న వీసీ ఆచార్య జి.లోకనాథ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, తదితరులు

## ఇంటిగ్రేషన్ వాక్‌లో ప్రథమ బహుమతి

**ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం గ్రామీణ), న్యూస్ టుడే:** కర్ణాటక రాష్ట్రం కువెంపు విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రిటీ క్యాంపులో ద్రావిడ విశ్వవిద్యాలయం తరపున జాతీయ సేవాపథకం వాలంటీర్లు పాల్గొన్నారు. ద్రావిడ విద్యార్థులు ఇంటిగ్రేషన్ వాక్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించినట్లు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా. చిన్నరెడ్డెయ్య పేర్కొన్నారు. ప్రత్యేక శిబిరంలో సాధించిన ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో వచ్చిన విద్యార్థులను గురువారం వీసీ ఆచార్య జి.లోకనాథ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ అభినందించారు.




# 'ద్రావిడ' విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**ప్రజాశక్తి-గుడుపల్లి**

కర్ణాటక రాష్ట్రం కువెంపు విశ్వవిద్యాలయంలో వారంరోజుల పాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రిటి క్యాంపు ఉత్సవాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.చిన్నరెడ్డెయ్య తెలిపారు. ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి పదిమంది విద్యార్థినీ విద్యార్థులు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు వారంరోజుల పాటు జరిగిన నేషనల్ ఇంటిగ్రిటి క్యాంపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 13 యూనివర్శిటీలు పాల్గొనగా అందులో ద్రవిడ వర్శిటీ తరపున వివిధ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటిగ్రేషన్ వాక్ విభాగంలో ద్రావిడ విశ్వవిద్యాలయం మొదటి బహుమతిని సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చి బహుమతులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధలు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో పాటు ప్రతినిధిగా వెళ్లిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీప్రియను అభినందించారు.